అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
గురువారం 02, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :280 | పేజీలు :02

## కమిషనర్ కు ఈవీ శుభాకాంక్షలు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడేను సామాజిక వేత్త ఈవీ శ్రీనివాస్ రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు ఈవీ బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

–అక్షరదర్బార్, హనుమకొండ

## దీప్తికి అర్జున అవార్డు

- ఓరుగల్లు బిడ్డకు అరుదైన గౌరవం
- కుటుంబ సభ్యులు, జిల్లా ప్రజల హర్షం
- పారా అథ్లెట్‌కు మంత్రి సురేఖ అభినందనలు
- భవిష్యత్‌లో కీర్తి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష

03

# పరిమితుల్లేవ్

- సాగుచేసే రైతులందరూ అర్హులే
- ఈనెల 5 నుంచి దరఖాస్తులు!
- సంక్రాంతి నుంచి రైతు భరోసా!

రైతు భరోసాపై మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే విధి విధానాల రూపకల్పన కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు రైతులు, వ్యవసాయ నిపుణులతో సమావేశమై చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే గురువారం సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ మరోమారు భేటీ అయింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై చర్చలు జరిపారు. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా సాగుచేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించిన మంత్రులు.. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టకూడదని నిర్ణయించినట్లు సమాచారం. అధికారుల సర్వే, శాటిలైట్ మాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకునే అవకాశం ఉంది. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి సబ్ కమిటీ నిర్ణయాలను మంత్రుల బృందం వివరించే అవకాశం ఉంది. ఈనెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించి 14 నుంచి రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేసే అవకాశం ఉంది.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- 14 నుంచి రైతుల ఖాతాల్లోకి నగదు
- సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు చర్చలు
- రేపు ముఖ్యమంత్రి రేవంత్‌తో సమావేశం
- ఎల్లుండి కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం
- అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూముల గుర్తింపు

02

## 5న వరంగల్‌కు పొంగులేటి

మడికొండలో ఓ కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రి

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈనెల 5న ఆదివారం నగరానికి రానున్నారు. కాజీపేట మండలం మడికొండలో నిర్వహించనున్న ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈమేరకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. – అక్షరదర్బార్, హన్మకొండ

గురువారం
02.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# పరిమితుల్లేవ్!

- సాగుచేసే రైతులందరూ అర్హులే
- ఈనెల 5 నుంచి దరఖాస్తులు !
- సంక్రాంతి నుంచి రైతు భరోసా !
- 14 నుంచి రైతుల ఖాతాల్లోకి నగదు
- సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ కీలక నిర్ణయాలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు చర్చలు
- రేపు ముఖ్యమంత్రి రేవంత్‌తో సమావేశం
- ఎల్లుండి కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం
- అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూముల గుర్తింపు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: రైతు భరోసాపై మరో కీలక ముందడుగు పడింది. ఇప్పటికే విధి విధానాల రూపకల్పన కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ పలు మార్లు రైతులు, వ్యవసాయ నిపుణులతో సమావేశమై చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే గురువారం సచివాలయంలో కేబినెట్ సబ్ కమిటీ మరో మారు భేటీ అయింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరై చర్చలు జరిపారు. మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా సాగుచేసే రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించిన మంత్రులు.. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టకూడదని నిర్ణయించినట్లు సమాచారం. అధికారుల సర్వే, శాటిలైట్ మాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతుల నుంచి దరఖాస్తులు తీసుకునే అవకాశం ఉంది. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసి సబ్ కమిటీ నిర్ణయాలను మంత్రుల బృందం వివరించే అవకాశం ఉంది. ఈనెల 4న జరిగే కేబినెట్ భేటీలో రైతుభరోసాపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించి 14 నుంచి రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేసే అవకాశం ఉంది.

## కీలక నిర్ణయాలు

రైతు భరోసాకు కటాఫ్ ఎంత పెట్టాలి, ఎన్ని ఎంత సీలింగ్ ఉండాలి, కౌలు రైతులను ఆదుకోవడం వంటి అంశాలపై కేబినెట్ సబ్ కమిటీలో కీలక చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే ముందుగా అనుకున్న ప్రకారం.. సంక్రాంతి నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు మంత్రులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. సంక్రాంతి కానుకగా.. పండక్కి ముందే రైతుల ఖాతాల్లో యాసంగి సీజన్ డబ్బులు ఎకరాకు రూ.7 వేలు జమ చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమైనట్టు సమాచారం. ఈనేపథ్యంలో నేటి సమావేశంలోనే విధి విధానాలను ఖరారు చేసినట్టుగా తెలుస్తోంది. ఇవే కాకుండా రైతుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలు, ఆర్థికసాయం, పంట నష్ట పరిహారం, వ్యవసాయ రంగానికి మద్దతు అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. నేటి భేటీలో తీసుకున్న నిర్ణయాలను ఈనెల 4న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపనున్నట్లు సమాచారం.

## నిధుల సమీకరణపై దృష్టి

మరోపక్క రైతు భరోసా పథకానికి నిధుల సమీకరణపై ఆర్థికశాఖ దృష్టి పెట్టింది. సంక్రాంతి నుంచి రైతుభరోసా ఇవ్వాలంటే కనీసం రూ.5-6 వేల కోట్లు కావాలని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో రైతు భరోసా పథకానికి రూ.15 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. వీటి విడుదలకు ఎలాంటి సమస్యలు లేవు. కానీ ప్రస్తుతమున్న ఆర్థిక పరిస్థితుల్లో ఒకేసారి రూ.ఆరేడు వేల కోట్లను జమ చేయడమే అసలు సమస్య అని అంటున్నారు. సంక్రాంతి వరకు బాండ్ల విక్రయంతో మరో రూ.4 వేల కోట్ల వరకూ రుణాలను సేకరించనున్నట్లు సమాచారం. రైతు భరోసా పథకాన్ని వాస్తవంగా సాగుచేసే నిజమైన రైతులందరికీ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. అదేవిధంగా కౌలు రైతులను ఆదుకోవడంపైనా సీరియస్‌గా దృష్టిసారించింది. ఈనెల 4న జరిగే మంత్రివర్గ భేటీలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## ఆశగా ఎదురుచూస్తున్న రైతులు

తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేశారు. మొత్తం నాలుగు విడతల్లో దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు జమ చేసినట్లు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఇక కాంగ్రెస్ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన ప్రధాన హామీల్లో రైతు భరోసా పథకం కూడా ఒకటి. ఈ పథకం కింద పంట పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ. 15 వేలు జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పథకం అమలు కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో పంట పెట్టుబడి సాయం కింద రూ.10 వేలు ఇవ్వగా.. ఇదే పథకాన్ని రైతు భరోసా పేరుతో అమలు చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ సిద్ధమైంది. సంక్రాంతి నుంచి రాష్ట్రంలో రైతు భరోసా పంట పెట్టుబడి సాయం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని సీఎం రేవంత్ సహా.. పలువురు మంత్రులు వివిధ సందర్భాల్లో వెల్లడించిన సంగతి తెలిసిందే.

## ఇన్‌చార్జ్ డీటీడబ్ల్యూ దేశీరాంనాయక్‌కు శుభాకాంక్షలు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : ఇన్‌చార్జ్ డీటీడబ్ల్యూఓగా ఉద్యోగోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన దేశీరాంనాయక్ కు గురువారం పలువురు అభినందనలు తెలిపారు. మహబూబాబాద్ కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో దేశీరాంనాయక్ ను సంగారాభేరి జిల్లా అధ్యక్షుడు బానోతు బాలాజీనాయక్, బీఆర్ఎస్ నాయకుడు దరావతు భాస్కర్ నాయక్, జర్నలిస్టు సురేశ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## క్యాలెండర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, శాయంపేట : వసంతాపూర్ మాజీ సర్పంచ్ ముక్కెర ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ క్యాలెండర్ ను నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రతి ఇంటికి పంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి,హింగే భాస్కర్, దేవనాడి మల్లాజి, గోపాల్ రెడ్డి, దేవేంద్ర చారి, కొయ్యాడ సాంబయ్య, ఆకునూరి సుధాకర్, కడికొండ రాజు, మొకిడే కిరణ్ పాల్గొన్నారు.

## 4,5 తేదీల్లో ట్రస్మా ఆధ్వర్యంలో సబ్ డివిజన్ స్థాయి క్రీడలు

అక్షర దర్బార్, కాటారం :ఈ నెల 4,5 వ తేదీల్లో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కాటారం ఏరియా కమిటీ అధ్యక్షులు కొట్టే శ్రీశైలం, జిల్లా జనరల్ సెక్రెటరీ సంపత్ రావు, ఉపాధ్యక్షులు కార్తీక్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డిలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో సబ్ డివిజన్ పరిధిలోని 19 పాఠశాలల110 జట్లు కోకో, కబడ్డీ పోటీలలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. క్రీడల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఈ నెల 5న ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా వస్తున్నారని వారు తెలిపారు. శనివారం ఉదయం ప్రారంభమయ్యే క్రీడోత్సవాలలో ఉదయం ఎనిమిది గంటలకు కాటారం మండల కేంద్రంలో క్రీడాజ్యోతి పురవీధుల్లో ప్రదర్శిస్తున్నట్లు వారు తెలిపారు

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

అక్షర దర్బార్, కాటారం: తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి సోదరి బొమ్మ వీరక్క ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాసురేష్ రెడ్డి పరామర్శించారు. కొయ్యూరు గ్రామంలో వీరక్క చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పసకంటి శ్రీధర్, గుండ పాపారావు, శ్రీకాంత్, కిషన్ నాయక్, రాహుల్, రాజులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

## ఘనంగా అష్టాభిషేకాలు

నర్సంపేట, అక్షర దర్బార్: నర్సంపేట పట్టణంలో రైస్ మిల్లర్ సుజాత-మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం అయ్యప్పస్వామికి చేపట్టిన అష్టాభిషేకాలు కన్నులపండుగగా జరిగాయి. నర్సంపేట ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయ అర్చకులు, గురుస్వాములు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప నామస్మరణతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. అనంతరం అన్నదానం చేశారు.

# దీప్తికి అర్జున అవార్డు

- ఓరుగల్లు బిడ్డకు అరుదైన గౌరవం
- కుటుంబ సభ్యులు, జిల్లా ప్రజల హర్షం
- పారా అథ్లెట్‌కు మంత్రి సురేఖ అభినందనలు
- భవిష్యత్‌లో కీర్తి శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష

అక్షరదర్బార్, వరంగల్: పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన ఓరుగల్లు బిడ్డ, పారా అథ్లెట్ జీవాంజి దీప్తికి మరో అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక కేంద్ర ప్రభుత్వ అర్జున అవార్డు ఆమెను వరించింది. ఈనెల 17వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా దీప్తి అర్జున అవార్డును అందుకోనున్నారు. ఇవాళ కేంద్రం ప్రకటించిన జాతీయ క్రీడా అవార్డుల్లో జీవాంజి దీప్తికి చోటుదక్కింది. నలుగురికి ఖేల్‌రత్న, 32 మందికి అర్జున అవార్డులు, ఐదుగురికి ద్రోణాచార్య అవార్డులను కేంద్రం ప్రకటించింది. అర్జున అవార్డుకు ఎంపికవడంపై జీవాంజి దీప్తితోపాటు ఆమె కుటుంబ సభ్యులు, ఓరుగల్లు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జీవాంజి దీప్తికి రాజకీయ నేతలు, క్రీడా ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెలువెత్తుతున్నాయి. పారా ఒలింపిక్స్‌లో భాగంగా మహిళల 400 మీటర్ల T20లో ఫైనల్‌లో 55.82 సెకన్లలో లక్ష్యాన్ని ఛేదించి మూడో స్థానంలో నిలిచి ప్రపంచ రికార్డుతో కాంస్య పతకాన్ని సాధించారు. తెలంగాణకు తొలిసారిగా ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించి పెట్టారు. దీప్తి స్వస్థలం వరంగల్ జిల్లా కల్లెడ గ్రామం.

## దీప్తి ఎందరికో స్ఫూర్తి..

పారాలింపిక్స్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి దేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ఓరుగల్లు ముద్దుబిడ్డ, పారా అథ్లెట్ దీప్తి జీవాంజికి కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డు ప్రకటించడంపై మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మానసిక సామర్థ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, కుంగిపోకుండా, విధిని ఎదిరించి తన శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిన అథ్లెట్ దీప్తి జీవాంజి ప్రస్థానం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని మంత్రి అన్నారు. దీప్తికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని మంత్రి తెలిపారు. దీప్తి మరెన్నో కీర్తి శిఖరాలను అధిరోహించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.

# విచారణకు రాలేను

- ఈడీకి ఐఏఎస్ అరవింద్ కుమార్ లేఖ
- నేటి విచారణకు బీఎల్ఎన్ రెడ్డి డుమ్మా
- ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక పరిణామాలు

అక్షరదర్బార్, హైదరాబాద్ : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రేపు (జనవరి 3) ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు.

# మహిళా కమిషన్ సీరియస్

- సీఎంఆర్ ఘటనపై సుమోటోగా స్పందన
- విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సైబరాబాద్ కమిషనర్ కు ఆదేశాలు

అక్షరదర్బార్, మేడ్చల్ : కండ్లకోయలోని సీఎంఆర్ కాలేజీలో బాలికల అశ్లీల వీడియోల వివాదంపై తెలంగాణ మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. వెంటనే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సైబరాబాద్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అమ్మాయిలు బాత్‌రూమ్‌లో ఉన్నప్పుడు వీడియోలు తీస్తున్నారని విద్యార్థులు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. విద్యార్థినుల బాత్ రూంలలో కెమెరాలు పెట్టి 300కుపైగా అశ్లీల వీడియోలు తీసినట్లుగా వచ్చిన మీడియా కథనాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈ ఘటనపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నేతలు, తల్లిదండ్రులు కళాశాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే.

మాట్లాడుతున్న మంత్రి సీతక్క

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- కార్యకర్తలంతా సమన్వయంతో పని చేయాలి
- పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికీ గుర్తింపు
- మంత్రి సీతక్క

అక్షరదర్బార్, ములుగు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా సమన్వయంతో పని చేయాలని, పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంతాప సభతోపాటు ములుగు జిల్లాస్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా సీతక్క హాజరై మాట్లాడారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటన్నారు. అరవై యేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. దేశంలో ఆధార్ కార్డును తీసుకువచ్చిన ఘనత కూడా మన్మోహన్ కే దక్కిందన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి పేదవారికి ప్రతి నెల 5 కేజీల బియ్యాన్ని అందించిన ఘనత కూడా ఆయనకే దక్కిందని కొనియాడారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు నేత బర్ధన్

## సీపీఐ నేతల ఘన నివాళి

నినాదాలు చేస్తున్న కమ్యూనిస్టు నాయకులు

అక్షరదర్బార్, హనుమకొండ: దేశంలోనే ఆదర్శ కమ్యూనిస్టు నేత ఏబీ బర్ధన్ అని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని సీపీఐ హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. గురువారం బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ ఏబీ బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కర్రె బిక్షపతి మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి బర్ధన్ చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాలను అనుసరించి ప్రజలతో, కార్యకర్తలతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపారన్నారు. గత కేంద్ర ప్రభుత్వం బర్ధన్ కు ఉపరాష్ట్రపతి పదవిని ఇచ్చేందుకు ముందుకు వచ్చినా ఆ పదవిని బర్ధన్ తీసుకోకుండా సున్నితంగా తిరస్కరించి, నా జీవితం ప్రజలు, పార్టీ కార్యకర్తలతోనే అని చెప్పడం ఆయన నిస్వార్థతకు నిదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అశోక్ స్టాలిన్ పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అండగా జయశంకర్ ఫౌండేషన్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మైక్రో ఫైనాన్స్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న దంపతుల పిల్లలకు గురువారం ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ తరపున ఆర్థిక సాయం అందించారు. భూపాలపల్లి మండల కేంద్రంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన బానోత్ చందన, దేవేందర్ దంపతులు వారం కిస్తీ రూ.రెండు వందలు కట్టలేకపోవడంతో మైక్రో ఫైనాన్స్ వేధింపులకు మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డారు. తల్లిదండ్రుల మృతితో అనాథలుగా మారిన ఇద్దరు పిల్లలకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి అండగా నిలిచారు. పిల్లల చదువు బాధ్యతలు పూర్తిగా తీసుకుని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వారి తల్లిదండ్రుల దినకర్మకు 25 కేజీల బియ్యం, రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాంబరాతి పోషన్న , భూపాలపల్లి మండల్ ఎంఈఓ దేవానాయక్ ,సేవాలాల్ జిల్లా ప్రెసిడెంట్ భూకే సురేష్ , ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ బోనాల మధు,ఫౌండేషన్ యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు తదితర సభ్యులు పాల్గొన్నారు

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం అందజేస్తున్న మారుతి

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రాంప్రసాద్

# అక్షర దర్బార్ క్యాలెండర్ ఆవిష్కరణ

## శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ మానస రాంప్రసాద్

అక్షరదర్బార్, హన్మకొండ: అక్షరదర్బార్ – 2025 న్యూ ఇయర్ క్యాలెండర్‌ను గ్రేటర్ వరంగల్ 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగు మానస రాంప్రసాద్ ప్రకాశ్‌రెడ్డిపేటలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అక్షరదర్బార్ యాజమాన్యం, సిబ్బంది, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులున్నారు.

గురువారం
02.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# కంపెనీ భవిష్యత్ కు ప్రాధాన్యం ఇవ్వాలి

- పని గంటలను మెరుగుపరచుకోవాలి
- సింగరేణి ఉద్యోగులకు సీఎండీ ఎన్.బలరామ్ పిలుపు

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణిలో పని చేస్తున్న ప్రతీ ఒక్క ఉద్యోగి సంస్థ భవిష్యత్తే ప్రథమ ప్రాధాన్యంగా భావించాలని సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలన్నారు. కొత్త ఏడాదిలో సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ఉద్యోగుల పనితీరుపై పూర్తిస్థాయిలో మదింపు ఉంటుందని, పనిచేసే వారికి తగిన గుర్తింపు, నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయన్నారు. రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదక సాధించాలని, ప్రతీ ఒక్కరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, జీఎం కో ఆర్డినేషన్ ఎస్డి.ఎం.సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జీఎ సోలార్ సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం, పక్కన కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్

## కోదండరెడ్డికి బర్త్ డే విషెస్

అక్షరదర్బార్, వరంగల్: నిరంతరం రైతు సంక్షేమం కోసం పరితపిస్తూ ఎన్నో ఏళ్లుగా అనేక పోరాటాలు సాగిస్తూ గెలుపైనా ఓటమైనా రైతుల సంక్షేమమే నా జీవితం అంటూ రైతులందరికీ స్ఫూర్తినిస్తూ ముందుకు సాగుతున్న వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డికి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ సుంకిట అన్వేష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ఛైర్మన్ దొండపాటి ఆదిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామునాయక్ రైతు కమిషన్ మెంబర్ సునీల్ తదితరులు పాల్గొని కోదండ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# నిరసన దీక్షను విజయవంతం చేయండి

### బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డ వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ భూపాల

మాట్లాడుతున్న కటకం జనార్దన్

పల్లి అర్బన్ కమిటీ అధ్యక్షుడు కటకం జనార్దన్ పిలుపునిచ్చారు. గురువారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాలపల్లి మొత్తం 416 డబుల్ బెడ్ రూం ఇండ్లలో కొన్నింటిని పేదలకు పంపిణీ చేసినప్పటికీ మరికొన్ని ఇవ్వడంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో జాప్యం జరిగి పట్టాలు ఇవ్వలేకపోయిందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళ పట్టాలను లబ్ధిదారులకు అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని, ఆయన వైఖరిని నిరసిస్తూ శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ నూనె రాజు,సీనియర్ నాయకుల సెగ్గం సిద్దు, బిబి చారి,కో ఆప్షన్ సభ్యులు వజ్రమని, పట్టణ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు,గండ్ర యువసేన జిల్లా నాయకులు శ్రీకాంత్ పటేల్ పాల్గొన్నారు.

## 5న వరంగల్ కు పొంగులేటి

### మడికొండలో ఓ కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రి

అక్షరదర్బార్, హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈనెల 5న ఆదివారం నగరానికి రానున్నారు. మడికొండలో నిర్వహించనున్న ఓ కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, మామిడాల యశస్వినీరెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

## వైభవంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

### ఘనంగా మహా పడిపూజ

### శరణు ఘోషతో మార్మోగిన ప్రాంగణం

అక్షర దర్బార్, పరకాల: పరకాల పట్టణంలోని హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ 13వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మాణిక్యం బాపూరావు గురుస్వామి ఆధ్వర్యంలో అఖిల్ శర్మ, దత్తు అర్చకులతో పరకాల పట్టణానికి చెందిన కానుగుల గోపీనాథ్ దంపతులు మహా పడిపూజ నిర్వహించారు. అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి కాంటెస్ట్ స్టేట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, పరకాల పట్టణ మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, ఆలయ ఛైర్మన్ సాయిని దేశపతి, అయ్యప్ప స్వాములు దంచనాల రాజు, చాట్ల రజినీకాంత్, ఎండిగ శ్రీనివాస్, శనిగిరం శ్రీనివాస్, సంఘ పురుషోత్తం , ఎదుల రమేష్, ఐలీ విజయ్, కుక్కల విజయ్ కుమార్, వీర్ల విజయ్, సనత్ కుమార్ పటేల్ పాల్గొన్నారు.

## మహాప్రదర్శనను విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి

అక్షర దర్బార్,మహాదేవపూర్: ఈనెల 7న హైదరాబాదులో జరిగే ఎమ్మార్పీఎస్ మహాప్రదర్శనను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల చంద్రమౌళి మాదిగ అన్నారు. గురువారం మండల ఎంఆర్పిఎస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈనెల 7న హైదరాబాదులో లక్ష డప్పులతో వేల గొంతుకలతో మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు కార్యకర్తలు ఈ మహా ప్రదర్శనకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి

మాట్లాడుతున్న అంబాల చంద్రమౌళి

సీనియర్ నాయకుడు నోముల శ్రీనివాస్, ఎమ్మెస్ పి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ గాజుల బిక్షపతి, సీనియర్ నాయకులు నల్లబుగ ధర్మయ్య, తుడిచర్ల దుర్గయ్య, కాటారం, మల్హర్, మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంతెన చిరంజీవి, కేసరపు నరేష్, మంథని పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పుట్ట మధూకర్

## అధైర్యపడకండి అండగా ఉంటాం

### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ భరోసా

అక్షర దర్బార్ మల్హర్ : అధైర్య పడకండి అండగా ఉంటామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మృతుల కుటుంబాలకు భరోసనిచ్చారు గురువారం మలహర్ మండలంలోని వివిధ కారణాలతో మృతిచెందిన మృతుల కుటుంబాలను పుట్ట మధు పరామర్శించారు. మలహర్ రావు మండలం రుద్రారం గ్రామంలో నౌల్ల మొండయ్య, వల్లెంకుంట గ్రామంలో నారా లక్ష్మి లు ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.

# భూ నిర్వాసితులకు ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మంచిర్యాల టు వరంగల్ వయా భూపాలపల్లి మీదుగా నిర్మించనున్న జాతీయ రహదారి కోసం భూములు కోల్పోయిన రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం చెల్లించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మంగిలాల్, భూ సేకరణ విభాగం పర్యవేక్షకులు, మురళీధర్, మొగుళ్లపల్లి, టేకుమట్ల, చిట్యాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్బిట్రేషన్ ద్వారా రైతుల అభీష్టం. మేరకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్బిట్రేషన్ ద్వారా సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపుకు జాతీయ రహదారుల శాఖ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, ఆర్డిఓ ద్వారా చెల్లింపు చేయనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలు ఉన్న రైతులు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు.